**బాలమిత్ర, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## పాదపూజ

గిరి అనే అబ్బాయికి బాబా అంటే చాలా నమ్మకం ఇష్టం. "శ్రీ షిర్డీ నాధాయనమః అని అనుకుంటూ రోజుకు 108 సార్లు జపిస్తూ తమ యింట్లో ఓ మూలగా రెండు బల్లలకు మధ్యనున్న కాళీ స్థలంలో తన తల్లిదండ్రులు "పిచ్చి" అని తిడతారన్న భయంతో పాపం ఆ మూల షిర్డీసాయి పాదాలను ఊహించుకుంటూ, తల్చుకుంటూ, ఆ నామం 108 సార్లు జపం చేస్తూ, రోజు 108 గులాబీలతో పూజచేస్తూండేవాడు. తల్లిదండ్రులకు బాబా అంటే నచ్చదు. "ఆయనేమయినా దేవుడా పూజించడానికి?" అంటూ గిరిని తిట్టేవారు. అందుకే పాపం వాడు ఆ మూల అలా చేసేవాడు. అయితే అతనికి మూలవ్యాధి వచ్చింది. ఎంతకీ నయం అవలేదు. అప్పుడు ఇక తప్పనిసరై అందరూ చెప్పగా షిర్డీకి వచ్చి బాబాకి చూపించారు. అప్పుడు బాబా, "అమ్మా నీ పిల్లవాడు పిచ్చివాడేంకాదు. నేను దేవుడినేం కాదు పూజించడానికి మనిషినే. అయినా గిరీ నీకు ఎంత భక్తున్నాకానీ, రోజు వచ్చి - ఆరెండు బల్లల మధ్య కాళ్ళు ఉంచి నీ గంటపూజా అందుకోవటం, ఆ ఇరుకులో నా కాళ్ళు పట్టించి ఉంచటం ఎంత కష్టంగా ఉందో తెలుసా? అంటే ఆశ్చర్యపోయారు ఆ ముగ్గురూ.

"గిరీ నీకు ఎలా వుంది?" అడిగారు బాబా.

"ఇప్పుడు ఆరోగ్యంగా ఉంది బాబా!" అన్నాడు గిరి.

"నీ అనారోగ్యంతోనయినా వీళ్ళు కళ్ళు తెరుచుకొని నిన్నిక్కడికి తీసుకువచ్చి, బుద్ధితెచ్చుకుంటారని నీకీ అనారోగ్యం నేనే కల్పించాను" అన్నారు బాబా. బాబా ఏది చేసినా అందులో ఆంతర్యం, అర్థం ఉంటాయని అందరూ గ్రహించి ఎంతో ఆనందిస్తూ, "బాబాకీ జై" అంటూ నినాదాలు చేసారు.